The Word of Truth

# సత్యవాణి

క్రైస్తవ తెలుగు మాసపత్రిక

## రేడియో శ్రీలంక ద్వారా క్రీస్తు సంఘముల

## సువార్త ప్రసారములు

తెలుగు — సత్యవాణి

ఆదివారము నుండి శనివారము వరకు మధ్యాహ్నం 2-30 గం||లకు

హింది — సత్య సమాచార్

మంగళవారము, గురువారము, శుక్రవారము — 9-00 to 9-15 p. m.

శనివారము — 1-45 to 2-00 p. m.

ఇంగ్లీషు — The Voice of Truth

ఆదివారము — 9-30 to 9-45 p. m.

మంగళవారము — 9-30 to 9-45 p. m.

తమిళం — SATYA VAZHI

మంగళవారము — 5-30 to 5-45 p. m.

గురువారము — 6-45 to 7-00 p. m.

శుక్రవారము — 6-45 to 7-00 p. m.

మలయాళం — The Voice of Truth

మంగళవారము — 3-45 to 4-00 p. m.

శుక్రవారము — 3-45 to 4-00 p. m.

---

ఈ కార్యక్రమములను అందరు వినండి. అందరికి విన్పించండి.
తెలుగు, ఇంగ్లీషు భాషలలో లభ్యమగు ఉచిత బైబిలు
కరస్పాండెన్సు కోర్సు కొరకు ఈ దిగువ చిరునామాకు వ్రాయండి

**SATYAVANI**

**P. O. Box 80, KAKINADA-533 001**

---

Razan Press, Kakinada.

# సత్యవాక్కు

## క్రైస్తవ మాసపత్రిక

**P. O. Box. 80, KAKINADA-533 001.**

*Editor*
J. C. CHOATE

*Managing Editor*
JOSHUA GOOTAM

**Pleading for restoration of pure New Testament Christianity**

...క **9** ఏప్రిల్ **1981** సంపుటి **1**


## సంపాదకీయము

### అబద్ధ బోధకుని గుర్తించు విధానము

### (How to recognise a false Teacher)

ఈ లోకంలో అనేక మత బోధకులున్నారు. క్రీస్తునందు విశ్వాస ించువారిలో కూడ దేవుని వాక్యము నుపదేశించుట కుపకరించుకొనిన ...రనేకు లున్నారు. నిజానికి బోధింపబడే దానిలో ఎక్కువ దేవుని ...క్యము కాదు గనుక ఇక్కడనే సమస్య ఏర్పడుతుంది. క్రీస్తు కాలము కూడ అనేకమంది అబద్ధబోధకులు అబద్ధ ప్రవక్తలు ఉన్నారు. "అనే...లైన అబద్ధ ప్రవక్తలు వచ్చి పలువురుని మోసపరచెదరు" అని ...సు క్రీస్తు హెచ్చరించెను (మత్తయి 24:11). మరియు "ఆ కాల...ందు ఎవడైనను—ఇదిగో క్రీస్తు ఇక్కడ ఉన్నాడు, అక్కడ ...న్నాడు అని చెప్పిన యెడల నమ్మకుడి. అబద్ధపు క్రీస్తులును, అబద్ధపు ...వక్తలును వచ్చి సాధ్యమైతే ఏర్పరచబడిన వారిని సహితము మోస

పరచుటకై గొప్ప సూచక క్రియలను, మహాత్కార్యములను కనబరచె దరు" అని ఆయన చెప్పెను (మత్తయి 24:23, 24).

అయితే ఈనాటి సంగతి యేమిటి? అబద్ధ ప్రవక్తలు ఎవరైనా ఇప్పుడున్నారా? దేవునిని, దేవుని చిత్తమును వ్యతిరేకించుచు అబద్ధ బోధకులని పరిగణింపబడుచున్న వారెవరైనను ఈనాడున్నారా? నిన్ను మోసగించి, తప్పు మార్గమున నడిపించు వారెవరైనను ఉన్నారా? లోపల క్రూరమైన తోడేళ్లుగా యుండినను పైకి గొర్రెల చర్మము వేసికొని వచ్చువారినిగూర్చి క్రీస్తు బోధించెను (మత్తయి 7:15). సాతాను పరిచారకులు నీతి పరిచారకుల వేషము ధరించుకొందురని పౌలు చెప్పెను (2 కొరింథీ 11:14, 15).

భక్తిగలవారు నమ్మునది, బోధించునది, ఆచరించునది యేమయి నను వారియందనేకులు నమ్మకముంచెదరు. బోధకులనుగూర్చి, ఉప దేశకులను గూర్చి ప్రత్యేకముగా వారిట్లు భావింతురు: ఉదాహరణకు వారు తమ బోధకుడు నైతికముగా మంచివాడనియు, సత్క్రియలతో నిండి యున్నవాడనియు, భక్తిపరుడనియు, మంచి విద్యనభ్యసించిన వాడనియు మొదలగు సంగతులు చెప్పుదురు; మరియు అట్టి మనుష్యుడు ఇంకొకరిని మోసగించడని వారు చెప్పుదురు. అబద్ధ ప్రవక్తలను గూర్చి క్రీస్తు చెప్పినది మీరు జ్ఞాపకముంచు కొనుచు, అపవాది పని వారు నీతి పనివారుగా వేషము ధరించుకొని యున్నారని పౌలు చెప్పి నది మనసునందుంచుకొనవలెనని కోరుచున్నాను. అబద్ధ ప్రవక్తలు అబద్ధ బోధకులు ఇప్పుడు లేనియెడల, మోసగించునట్లు అపవాది తన సేవకులను పంపించి యుండని యెడల ఈ హెచ్చరికలు ఎందుకు ఈయబడినవి?

ఉన్న సమస్య యేమంటే ఇతరులను మోసగించువారిలో అనేక మత సంబంధ విషయాల్లో తమకు తామే మోసగించబడిన వారు వారు మంచివారే అయ్యుండవచ్చును, మంచి విద్యను భక్తిని కలిగిన

వారై యుండవచ్చును మరియు అట్టి సంగతులనేకములు వారినిగూర్చి చెప్పబడవచ్చును కాని వారు తాము మోసగించబడిన వారయిన యెడల, వారు ఇతరులకు బోధించునపుడు తాము బోధించు వారిని వారు మోసగించుదురు. దానిని మన మెందుకు గమనించలేము?

యోహాను ఇట్లు చెప్పెను: "ప్రియులారా, అనేకులైన అబద్ధ ప్రవక్తలు లోకములోనికి బయలు వెళ్లియున్నారు గనుక ప్రతి ఆత్మను నమ్మక ఆయా ఆత్మలు దేవుని సంబంధమైనవో కావో పరీక్షించుడి" (I యోహాను 4:1). నా మిత్రులారా, అబద్ధ ప్రవక్తలనుగూర్చి, అబద్ధ బోధకులనుగూర్చి ప్రభువు, ఆయన వాక్యము మనలను పదే పదే హెచ్చరించుచున్నారు. అట్టివారనేకులు లోకములోనికి బయలు వెళ్ళియున్నారని ఇక్కడ ఈ ఆత్మావేశ లేఖకుడు చెప్పుచున్నాడు. వారెక్కడ యున్నారని నీవనుకొనుచున్నావు? ప్రజలను మోసగించుటలో వారు నిష్ఫలులని నీవనుకొందువా? వారిచే మోసగించబడిన వారిలో నీవొకడవయితే? యోహాను మాటలను మరొకసారి వినుము. మనము విను ప్రతి ఆత్మను బోధకుని ఉపదేశకుని నమ్మరాదని అతడను చున్నాడు. సరిగదా వారు దేవుని సంబంధమైన వారో కాదో పరీక్షించవలెనని అతడనుచున్నాడు. అంటే మనము వారిని పరీక్షకు గురిచేయవలెను, పరిశోధించవలెను, పరీక్షించవలెను. వారు బోధించు దానిని దేవుని వాక్యముతో పోల్చి చూడవలెను. మనమట్లు చేయ గలిగిన యెడల అబద్ధ బోధకుడెవడో యెవడు కాదో యిట్టే మనము నిర్ణయించగలము. అబద్ధికులైనవారు ఈ సందర్భములో తప్పక అభ్యంతరము తెలుపుదురు.

ఒక బోధకుని లేక ఉపదేశకుని మనము దేవుని వాక్యముతో పరిశోధించినప్పు డతడు అబద్ధికునిగాను దైవచిత్త వ్యతిరేకియు అయిన యెడల కొన్ని గుణగణము లతనిలో మన కగుపడును. అట్టివానిలో సాధారణమైన వాటిని ఇప్పుడు కొన్నిటిని మనము చూచుకొందము:

1. దేవుని వాక్యములో యున్న సత్యసువార్తతో సమైక్యము జెందని సువార్త నెవడయినను బోధించుచున్న యెడల అతడు అబద్ధ బోధకుడగును. పౌలు బోధించిన సువార్తను గాక వేరొక సువార్తను ఎవడయినను బోధించిన యెడల అతడు శాపగ్రస్తుడగునని పౌలు హెచ్చరించెను (గలతీ 1:6-9). మనుష్యుడు విశ్వాసము వలన మాత్రమే రక్షింపబడునని, బాప్తిస్మము పొందక ముందే రక్షింపబడునని, బాప్తిస్మమనగా నీటిలో సమాధిగాక మరింకొకటియని ఇత్యాదులను బోధించువారు అబద్ధ సిద్ధాంతములను బోధించుచున్నారు గనుక అట్టివారు అబద్ధ బోధకులని పరిగణింపబడుదురు (మార్కు 16:16; రోమా 6:3,4). వారును, వారి అసత్య బోధల ననుసరించు వారును నశింతురు.

2. బైబిలులో కనబడు సంఘములో గాక వేరొక సంఘ సభ్యుడయిన వాడు అబద్ధ బోధకుడు. అనగా అతడు కేథలిక్కు గాని, ప్రొటెస్టాంటు గాని, లేక డినామినేషన్ గాని లేక ఒక స్వతంత్ర సంఘములోగాని ఉన్నయెడల అతడు ప్రభువునకు చెందని దానిలో భాగస్థుడై నందున తనకుగా తాను సత్యమును బోధించని స్థితిలో యున్నాడు. యెవడైనను సత్యమును తానే అంగీకరించనియెడల మరొకనికి దాని నెట్లు బోధించగలడు? క్రీస్తు తన సంఘమును నిర్మించెనని (మత్తయి 16:18), ఒకే ఒక్క సంఘమున్నదని (ఎఫెసీ 4:4), ఒకడు ప్రభువునకు లోబడినప్పుడతడు సంఘములో చేర్చబడునని బైబిలు బోధించుచున్నది (మార్కు 16:16; అపొ కా. 2:47).

3. క్రీస్తు నామమును గాక వేరొక నామమును ధరించువాడు అబద్ధ బోధకుడగును. మానవులను వారి బోధలను ఆయా దినములను ఘనపరచు నామములను అనేకులు నేడు ధరించుకొనుచున్నారుగాని క్రీస్తు నామమును ధరించు వారు కొందరే. ఒకడు క్రీస్తు నామమును ధరించనప్పుడతడు క్రైస్తవుడెట్లు కాగలడు? క్రీస్తు నామములో రక్షణ

యున్నదని, సమ స్తమును మనమాయన పేరట చేయవలెనని మనకు చెప్పబడియున్నది (అపొ.కా. 4:12; కొలస్స 3:17). రెవరెండు, ఫాదర్, బిషప్, పోపు మొదలగు బిరుదులను ధరించుకొనుట ద్వారా అబద్ధ బోధకుడు గు ర్తింపబడగలడని కూడ మనము చెప్పవచ్చును.

4. దేవుని వాక్యమునకు విరుద్ధముగా ఏమయినను బోధించు వాడెవడయినను వాడు అబద్ధ బోధకుడగును. మనమాయన వాక్యము నకు కలుపుటగాని దాని నుండి తీసివేయుటగాని చేయరాదని క్రీస్తు చెప్పెను (ప్రకటన 22:18, 19).

5. ఒకని బోధవలన చీలిక లేర్పడుచున్న యెడల అతడు అబద్ధ బోధకుడగును. భేదములను కలుగజేయు వారిని మనము కనిపెట్టియుండ వలెనని, అట్టివారు మన ప్రభువైన యేసుక్రీస్తుకు దాసులు కారని పౌలు హెచ్చరించెను (రోమా 16:17, 18). I కొరింథీ 1:10లో, మనలో కక్షలు లేక అందరు ఏక భావముతో మాటలాడ వలెనని అతడు చెప్పెను. చివరిగా, మనందరము ఏకమై యుండవలెనని ప్రభువు ప్రార్థించెను (యోహాను 17 అధ్యా).

6. ఈనాడు దేవుని ప్రజలకు అద్భుత శక్తి (**Miraculous Power**) యున్నదని చెప్పువాడు అబద్ధ బోధకుడు. పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందితిమని, భాషలలో మాటలాడ గలమని చెప్పుకొనువారనేకులు ఈనాడున్నారు. అయితే వీరు దేవుని వాక్యములో కనబడని సంఘములలో యున్నట్టును, వారిలో వారికి పడక లేఖనములకు వ్యతిరేకమైన సంగతులను బోధించుచున్నట్లు నీవు గమనించే యుంటావు. నిశ్చయముగా పరిశుద్ధాత్మ డు తనకుతానే వ్యతిరేకముగా పనిచేయడు. ఆయన బోధను తానే వ్యతిరేకించడు. ఒకడు చెప్పినది జరగని యెడల అతడు అబద్ధ ప్రవక్త యని అలనాడెప్పుడో మోషే చెప్పెను (ద్వితీ 18:20-22). ఒకడు దేవుని సహాయము వలన అద్భుతములను చేయు

దునని చెప్పుచు అట్టివాటినేమియు చేయలేని యెడల అతడు అబద్ధ ప్రవక్తయని నీవెరుగగలవు. అతడేదో సాకు చెప్పగోరునుగాని అట్టి వానిని పారిపోనీయకుము. అతని అద్భుతములెక్కడ ఉన్నవి? క్రొత్త కన్నులను, క్రొత్త చేతులను, క్రొత్త కాళ్లను ఇయ్యగల వారెక్కడ ఉన్నారు? చనిపోయిన వారిని లేవదీయగలవారెక్కడ ఉన్నారు? నా మిత్రులారా, మోసపోకుడి; అట్టి బోధకులు, ఉపదేశకులు అబద్ధికులు.

7. ప్రభువు రెండవరాకడ సమయము నెరుగుదునని చెప్పుకొను వాడు అబద్ధ బోధకుడు. ఆ దినమును గూర్చియు ఆ గడియను గూర్చియు తండ్రి మాత్రమే యెరుగునని క్రీస్తు బోధించెను (మత్తయి 24:36). రాత్రివేళ దొంగ ఏలాగు వచ్చునో ఆలాగే ప్రభువు రాకడ యుండునని పౌలు చెప్పెను (I థెస్స 5:2).

నీవెరిగిన అబద్ధ బోధకులు ఉపదేశకులు ఎవరైనా యున్నారా? పైన చెప్పబడిన దానిని బట్టియు, బైబిలును బట్టియు అట్టివారి నెవరి నైనా నీవు ఇప్పుడు గుర్తించగలవా? నీవు అంధుడవు కాని యెడల, సత్యమునకు విరోధముగా నీవు దురభిమానముతో నిండి యుండని యెడల నీచుట్టూ యేమి జరుగుచున్నదో నీవు చూడగలవు. మరియు పైన చెప్పబడిన గుణగణములను కలిగినవారిని కొందరిని, నీ వెరిగి యున్నావని నేను చెప్పగలను.

అట్టి బోధకులను గూర్చి నీవేమి చేయగలవు? వారిని ఎదిరించుము, వారిని వెంబడించుటకు నిరాకరించుము, వారి బోధను సవాలు చేయుము, వారి అబద్ధ బోధను గూర్చి ఇతరులను హెచ్చరించుము, నిన్ను రక్షించు క్రీస్తు నొద్దకు తిరిగి రమ్ము. నీవు మోసగింపబడకుండు నట్లు దేవుని వాక్యమును చదువుము. దేవుని సత్యవాక్యమును బోధించు వారి బోధను బైబిలుతో సరిచూచి అది దేవుని చిత్తముతో సమైక్యత కలిగియున్నదని గ్రహించి సత్య సువార్తికులను గుర్తించుము. ★

# విశ్వాస భ్రష్టత్వమును గూర్చిన హెచ్చరికలు
## (Warnings about Apostacy)

కాలారంభమునుండియు దేవుని ప్రజలు దేవుని మార్గమునుండి తొలగిపోయే అలవాటు కలిగినవారు. పూర్వకాలపు పితరులను గూర్చి, ఇశ్రాయేలీయులను గూర్చి, చివరకు యేసు క్రీస్తుయొక్క శిష్యులను గూర్చి మనము చదువునప్పుడు దేవునియందు నమ్మిక యుంచువారు విశ్వాసమునుండి తొలగిపోవు ప్రమాదము యెంతయున్నదో మనము గ్రహించుకొనగలము. ఎఫెసులోయున్న క్రీస్తు సంఘపెద్దలను మిలేతునకు పిలిపించి విశ్వాస భ్రష్టత్వమును గూర్చిన ప్రమాదము నిమిత్తము అపో. పౌలు వారిని ఇట్లు హెచ్చరించెను: "దేవుడు తన స్వరక్తమిచ్చి సంపాదించిన తన సంఘమును కాయుటకు పరిశుద్ధాత్మ మిమ్మును దేనియందు అధ్యక్షులనుగా ఉంచెనో ఆ యావత్తు మందను గూర్చియు, మీమట్టుకు మిమ్మును గూర్చియు జాగ్రత్తగా ఉండుడి. నేను వెళ్ళిపోయిన తరువాత క్రూరమైన తోడేళ్ళు మీలో ప్రవేశించునని నాకు తెలియును. వారు మందను కనికరింపరు. మరియు శిష్యులను తమ వెంట ఈడ్చుకొని పోవలెనని వంకరమాటలు పలుకు మనుష్యులు మీలోనే బయలుదేరుదురు" (అపో.కా. 20:28-30). సంఘమును కాయుటలో పెద్దలకు సహాయకారిగా యుండుటకును, వారు సత్యమునకు భిన్నమైన బోధచేయవద్దనియు, కల్పనా కథలను, మితములేని వంశావళులను లక్ష్యపెట్టరాదనియు వారి కాజ్ఞాపించు నిమిత్తము ఎఫెసులో నిలిచియుండవలెనని పౌలు తిమోతిని హెచ్చరించెను (I తిమో 1:3, 4).

వృద్ధుడై యున్న పౌలుయొక్క ఈ ప్రయత్నముల ప్రతిఫలమును మనము ప్రకటన గ్రంథములో చదువగలము. అక్కడ ఎఫెసులో యున్న సంఘమును ఉద్దేశించి, "నీ క్రియలను నీ కష్టమును నీ సహన

మును నేనెరుగుదును; నీవు దుష్టులను సహించలేవనియు, అపొస్తలులు కాకయే తాము అపొస్తలులమని చెప్పుకొనువారిని పరీక్షించి వారు అబద్ధికులని కనుగొంటివనియు, నీవు సహనము కలిగి నా నామము నిమిత్తము భారము భరించి అలయ లేదనియు నేనెరుగుదును" అని యేసుప్రభువు పలికెను (ప్రక 2:2, 3). మనము చూచిన ఈవాక్యము లను బట్టి సంఘము విశ్వాసమునుండి తొలగిపోయే ప్రమాదము ఎంతైనా యున్నదనియు, ఆ ప్రమాదమును మనము ఎదుర్కొనగల మనియు గ్రహించగలము.

మరల I తిమోతి 4:1-3 లో పరిశుద్ధాత్మ ద్వారా పౌలు ఇట్లు వ్రాసెను: "అయితే కడవరి దినములలో కొందరు అబద్ధికుల వేషధారణ వలన మోసపరచు ఆత్మల యందును దయ్యముల బోధల యందును లక్ష్యముంచి, విశ్వాస భ్రష్టులగుదురని ఆత్మ తేటగా చెప్పుచున్నాడు. ఆ అబద్ధికులు, వాతవేయబడిన మనస్సాక్షిగలవారై వివాహమును నిషేధించుచు సత్యవిషయమై అనుభవ జ్ఞానముగల విశ్వాసులు కృతజ్ఞతాస్తుతులు చెల్లించి పుచ్చుకొను నిమిత్తము దేవుడు సృజించిన ఆహార వస్తువులను కొన్నిటిని తినుట మానవలెనని చెప్పు చుందురు".

ఆదిలో హవ్వ సర్పముయొక్క మాటలను లక్ష్యపెట్టినందున పాపములో పడెను. ఇప్పుడు మనుష్యులు మోసరచు ఆత్మలయందును, దయ్యముల బోధలయందును లక్ష్యముంచిన యెడల విశ్వాసమునుండి తొలగిపోవుదురు. ఆత్మ చెప్పిన మాటలను మనము వినుట మాత్రమే గాక వాటి ప్రకారము చేయువారై యుండవలెను (యాకోబు 1:22).

"వివాహము అన్ని విషయములలో ఘనమైనదిగాను, పానుపు నిష్కళంకమైనదిగాను ఉండవలెను; వేశ్యాసంగులకును, వ్యభిచారులకును దేవుడు తీర్పు తీర్చును" అని బైబిలు బోధించుచున్నది (హెబ్రీ 13:4).

వివాహము దేవుని ఆశీర్వాదములతో ఏర్పడిన సంస్థయై యున్నది. అయితే కొందరు అబద్ధ బోధకులు ఏమిచేయుదురు? వారు వివాహమును, కొన్ని ఆహారవస్తువులను నిషేధించుదురు అని ఆత్మ తేటగా చెప్పుచున్నాడు. ఈనాడు కొంతమందికి వివాహమును నిషేధించు సంఘము, కొన్ని రోజులలో మాంసాహారము చేయరాదని ఆజ్ఞాపించు సంఘము మనమధ్యనే యున్నవి. అయితే అట్టివారిని గూర్చి మనము జాగ్రత్త వహించవలెను. వారు క్రీస్తు సేవకులు కాకయే క్రీస్తు సేవకులమని చెప్పుకొనువారు.

అన్ని విషయములలోను కూడ మానవులకు గృహము ప్రాముఖ్యమైనది. సంఘమునకు, సమాజమునకు, దేశమునకు, మన భవిష్యత్తుకు కూడ గృహము అతి ప్రాముఖ్యమైనది. వివాహమును నిషేధించుట, గృహమును నిషేధించుటయే. అందులోను క్రైస్తవ గృహమును నిషేధించుట సంఘమును నాశనము చేయుటకు అపవాది పరోక్షముగా చేసిన యోచన అని మనము గ్రహించవలెను.

విశ్వాస భ్రష్టత్వమును గూర్చి తిమోతిని హెచ్చరించుచు, అపో. పౌలు ఇట్లు చెప్పెను: "వాక్యమును ప్రకటించుము; సమయమందును అసమయమందును ప్రయాసపడుము; సంపూర్ణ దీర్ఘ శాంతముతో ఉపదేశించుచు ఖండించుము, గద్దించుము, బుద్ధిచెప్పుము. ఎందుకనగా జనులు హితబోధను సహింపక, దురద చెవులుగలవారై తమ స్వకీయ దురాశలకు అనుకూలమైన బోధకులను తమకొరకు పోగుచేసికొని సత్యమునకు చెవి ఇయ్యక కల్పనా కథలవైపునకు తిరుగు కాలము వచ్చును" (2 తిమో 4:2-4). అపో. పేతురు కూడ ఇట్లనుచున్నాడు: "మీలోను అబద్ధ బోధకులుందురు; వీరు తమ్మును కొనిన ప్రభువును కూడ విసర్జించుచు, తమకు తామే శీఘ్రముగా నాశనము కలుగజేసికొనుచు, నాశనకరమగు భిన్నాభిప్రాయములను రహస్య

ముగా బోధించుదురు. మరియు అనేకులు వారి పోకిరి చేష్టలను అనుస రించి నడుతురు; వీరినిబట్టి సత్యమార్గము దూషింపబడును. వారు అధికలోభులై కల్పనా వాక్యములు చెప్పుచు, మీ వలన లాభము సంపాదించుకొందురు" (2 పేతురు 2:1-3).

ఈ వాక్యములలో విశ్వాస భ్రష్టత్వము నాలుగు విధములుగ ఉండునని గుర్తించవచ్చును. జనులు హితబోధను సహించరు అని మొదటిగా పరిశుద్ధాత్ముడు పలికెను. తరువాత వారు తమ కనుకూల మైన బోధకులను పోగుచేసికొందురు అని వ్రాయబడియున్నది. ఇది ఈ నాడు సత్యమని మనమందరము ఎరిగినదే. పాపమును ఖండించుచు యున్న బోధను సహించువారు బహుస్వల్పము. అంతేకాదు, పాపమును బైబిలు ఖండించు రీతిగా ఖండించు బోధకులు కూడ బహు అరుదుగా మనకు కన్పించుచున్నారు. సత్యమును ఎదురాడువారు, దానిని దూషించు వారనేకులు మనకు ఈ దినాల్లో కనబడుచున్నారు. అసత్య మును బోధించు బోధకులవలన క్రైస్తవ మతంలో అనేక శాఖలు ఏర్పడినవి. బైబిలునుబట్టి వారి అబద్ధబోధలను బయలుపరచినను సరే వారు మార్పునొందని వారుగ కనబడుచున్నారు. పరిశుద్ధా త్ముడు చెప్పిన సంగతి, అంటే అనేకులు తమ స్వకీయ దురాశలకు అనుకూలమైన బోధకులను తమకొరకు పోగుచేసికొందురను సంగతి యథార్థము.

అట్టివారు సత్యమునకు చెవి ఇయ్యక కల్పనా కథలవైపు తిరుగు దురని పరిశుద్ధాత్ముడు చెప్పియున్నాడు. అబద్ధబోధకులు అబద్ధ సిద్ధాంతములను బోధించునప్పుడు నాశనకరమగు భిన్నాభిప్రాయములు ఏర్పడును. ప్రజలలో సత్యమును గూర్చిన ఆసక్తి కుంటుపడును. వారివలన సత్యమార్గము దూషింపబడును. అక్రమము విస్తరించును. అందువలన ప్రేమ చల్లారును (మత్తయి 24:12). మనుష్యులు దేవుని

సత్యము ననుసరింపక మనుష్యుల పారంపర్యాచారముల ననుసరింతురు. చివరకది నాశనమునకు దారితీయును (మత్తయి 15:14).

ఈ అబద్ధ బోధకులను మనము గుర్తించగలము. వారు విందులలో అగ్రస్థానములను, సమాజ మందిరములలో అగ్రపీఠములను, సంత వీధులలో వందనములను కోరుదురు. వారు బోధకులని గుర్తింపబడు నిమిత్తము ప్రత్యేక దుస్తులను ధరింతురని యేసు చెప్పెను (మత్తయి 23:5-7). వారు సువార్త వలన లాభము సంపాదించ ప్రయత్నించెదరు (2 పేతురు 2:2, 2 కొరింథి 2:17). చక్కని మాటలతో ఇంపుగ మాటలాడుదురు (కొలస్స 2:4, రోమా 16:18). అట్టివారి విషయమై మనము జాగ్రత్త కలిగియుండవలెనని మత్తయి 7:17 లో యేసుక్రీస్తు బోధించెను.

అట్టివారిని మనము వాక్యమును బట్టి సరిదిద్దుటకు ప్రయత్నించవలెను. వారు విననియెడల వారిని విసర్జించవలెను. ఎవడైనను క్రీస్తు బోధను తేక మీయొద్దకు వచ్చినయెడల వానిని మీ యింట చేర్చుకొనవద్దు; శుభమని వానితో చెప్పవద్దు. శుభమని వానితో చెప్పువాడు వాని దుష్టక్రియలలో పాలివాడగును అని 2 యోహాను: 10, 11 లో వ్రాయబడి యున్నది.

నీవు సువార్తను ప్రకటించుచున్నయెడల సత్యవాక్యమును సరిగ విభజించి బోధించుము. సువార్తను వినుచున్న నీవు ఏమి వినుచున్నావో జాగ్రత్తగా చూచుకొనుము. బెరియలోని క్రైస్తవులవలె బోధకులు చెప్పిన సంగతులు ఆలాగున్నవో లేవో అని లేఖనములను పరిశోధించుము. సత్యవాక్యమునకు చెవి యిచ్చి దానికి లోబడుము. విశ్వాసములో నిలకడగా యుండుటకు దేవుడు నీకు సహాయం చేయును గాక !!

# నీవు క్రీస్తు సువార్తకు లోబడితివా ?

## (Have you obeyed the Gospel of Christ?)

బైబిలులో క్రొత్త నిబంధన భాగమును చదువుటకు నీవు మొదలిడిన యెడల సువార్త అను పదము నీకు పదే పదే కనబడును. అది నిజానికి క్రీస్తు సువార్తను సూచించుచున్నది. అయితే సువార్త అంటే యేమిటి? ఉత్తమమైన వాటిని గూర్చిన శుభవార్త యని అపొస్తలుడైన పౌలు దానిని నిర్వచించెను (రోమా 10:15). ఇంకొక మాటలో మంచివార్తయని దాని యర్థము.

### సువార్త వాస్తవములు

ఈ మంచివార్త దేనిపై ఆధారపడి యున్నది? మరల దీనికి పౌలునే జవాబునీయ నిద్దాం. కొరింథులోని క్రైస్తవులకు అతడిట్లు చెప్పెను: "మరియు సహోదరులారా, నేను మీకు ప్రకటించిన సువార్తను మీకు తెలియ పరచుచున్నాను. మీరు దానిని అంగీకరించితిరి, దానియందే నిలచియున్నారు. మీ విశ్వాసము వ్యర్థమైతేనే గాని నేను ఏ ఉపదేశరూపముగా సువార్త మీకు ప్రకటించితినో ఆ ఉపదేశమును మీరు గట్టిగా పట్టుకొని యున్న యెడల ఆ సువార్తవలననే మీరు రక్షణ పొందువారై యుందురు. నా కియ్యబడిన ఉపదేశమును మొదట మీకు అప్పగించితిని. అదేమనగా లేఖనముల ప్రకారము క్రీస్తు మన పాపముల నిమిత్తము మృతి పొందెను, సమాధి చేయబడెను, లేఖనముల ప్రకారము మూడవ దినమున లేపబడెను" (I కొరింథి 15:1-3). గనుక క్రీస్తు సువార్త అంటే యేమిటి? అది నిజానికి క్రీస్తుయొక్క మరణ, సమాధి, పునరుత్థానముల వాస్తవములు. అనగా క్రీస్తు మన పాపముల నిమిత్తమై చనిపోయెను. మనకు రక్షింపబడే అవకాశము కల్పించుట కొరకాయన చనిపోయి పాతిపెట్టబడినను దానితో సమాప్తము కాలేదు. ఆయన దేవుని నుండి వచ్చినవాడని,

నిజముగా ఆయన దేవుని కుమారుడని, మానవునికాయన ఇప్పుడు ప్రభువును రక్షకుడై యున్నాడని నిరూపించుటకొరకు సజీవుడై సమాధి నుండి ఆయన తిరిగి లేచెను.

## కృప ద్వారా రక్షణ

తరువాత, సువార్త యిచ్చు ఆజ్ఞలున్నవని లేఖనములు బయలు పరచుచున్నవి. ఆయన మరణ, సమాధి, పునరుత్థానములను బట్టి ఆజ్ఞలను జారీ చేయుటకు, రక్షణ షరతుల నిచ్చుటకు క్రీస్తుకు అన్ని హక్కులు ఉన్నవి. మానవుడు తన రక్షణను తానే సంపాదించుకొనగలడనిగాని లేక తన క్రియలను బట్టి యతడు రక్షింపబడ గలడని గాని యిది ఏ మాత్రమును సూచింపదు. క్రీస్తుయొక్క కృపాకనికరముల వలన రక్షణ కలుగునని మనకు చెప్పబడి యున్నది (ఎఫెసీ 2:8, 9; తీతు 3:5). అదే సమయములో మనము కృప ద్వారా విశ్వాసము వలన రక్షింపబడి యున్నామని ఆత్మా వేశ లేఖకుడు చెప్పుచున్నాడు. ప్రభువు రక్షణ ననుగ్రహించును కాని మానవుడు దాని నంగీకరించ వలెనని దీని యర్థము. దాని నంగీకరించుట ఈ సందర్భములో విధేయత యగును. అప్పుడు కూడ రక్షణను సంపాదించుటకు మానవుడు చేయునది బహు స్వల్పము.

## సువార్త ఆజ్ఞలు

క్రీస్తు అపొస్తలులతో యిట్లనెను: "మీరు సర్వలోకమునకు వెళ్లి సర్వసృష్టికి సువార్తను ప్రకటించుడి. నమ్మి బాప్తిస్మము పొందిన వాడు రక్షింపబడును; నమ్మని వానికి శిక్ష విధింపబడును" (మార్కు 16:15, 16). లోక మంతటికి సువార్త ప్రకటింపబడవలెను. క్రీస్తు మరణ, సమాధి, పునరుత్థానములు ప్రతి మానవునికి ప్రకటింపబడవలెను. అట్లే సువార్త ఆజ్ఞలుకూడ బోధింపబడవలెను. దానిలో విశ్వాసము, బాప్తిస్మము ఇమిడి యున్నవని ఆయన చెప్పుచున్నాడు. విశ్వాసము అను మాటలో రక్షణను గూర్చి క్రీస్తు బోధించినదంతయు

ఇమిడి యున్నది. మనము మిగతా లేఖనములలో చూడబోవుచున్నట్లు దీనిలో మారుమనస్సు, క్రీస్తే దేవుని కుమారుడనే ఒప్పుకోలు కూడ ఇమిడి యున్నది. ఒకడు రక్షింపబడవలెనంటే నమ్మి బాప్తిస్మము పొందవలెనని ఆయన చెప్పెను. ఇంకొక మాటలో ప్రభువాజ్ఞాపించిన దంతయు అతడు చేయవలెను. ప్రభువాజ్ఞాపించిన దంతయు చేయునంత మట్టుకు యెవడైనను క్రీస్తునందు విశ్వసించని యెడల అతడు నశించును.

## విధేయులైన వారి ఉదాహరణలు

అపొస్తలులు పెంతెకొస్తు దినమున అపొ. కా. 2వ అధ్యాయములో రికార్డు చేయబడిన రీతిగ క్రీస్తు మరణ, సమాధి, పునరుత్థానములను బోధించిరి. "వారు ఈ మాట విని హృదయములో నొచ్చుకొని, సహోదరులారా, మేమేమి చేతుమని పేతురును కడమ అపొస్తలులను అడుగగా పేతురు, మీరు మారు మనస్సు పొంది పాప క్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరమును పొందుదురు" అని చెప్పెను (అపొ.కా. 2:37, 38). "కాబట్టి అతని వాక్యము అంగీకరించిన వారు బాప్తిస్మము పొందిరి; ఆ దినమందు ఇంచుమించు మూడు వేలమంది చేర్చబడిరి...మరియు ప్రభువు రక్షణ పొందుచున్న వారిని అనుదినము వారితో చేర్చుచుండెను" (అపొ.కా. 2:41, 47). అపొ.కా. 8:36-39లో ఫిలిప్పు ఐతియొపీయ నపుంసకునికి క్రీస్తును గూర్చిన సువార్త బోధించుట మనము చదువగలము. అతడు బాప్తిస్మము పొందగోరినప్పుడు నీవు క్రీస్తునందు విశ్వసించుచున్నావా? యని ఫిలిప్పు అతని నడిగెను. అందుకతడు క్రీస్తు దేవుని కుమారుడని నమ్ముచున్నానని యుత్తర మిచ్చెను. మత్తయి 10:32లో మనలను క్రీస్తు పరలోకమందున్న తండ్రియొద్ద ఒప్పుకొనవలెనంటే మనమాయనను మనుష్యుల యెదుట ఒప్పుకొనవలెనని క్రీస్తు బోధించెను.

## సువార్తకు విధేయులుకాని వారు నశింతురు

దేవుని నెరుగని వారిని, సువార్త విధేయులు కాని వారిని ప్రతి దండన చేయుటకు ప్రభువు మరల వచ్చునని అపొ. పౌలు చెప్పెను (2 థెస్స 1:7-9). సువార్తకు అవిధేయులైన వారు రక్షింపబడజాలరని పేతురు కూడ చెప్పెను (I పేతురు 4:17).

## నీవు క్రీస్తు సువార్తకు లోబడితివా ?

సంగ్రహముగా, నీవు రక్షింపబడవలెనంటే నీవు సువార్త వాస్తవములైన క్రీస్తు మరణ సమాధి పునరుత్థానములను విశ్వసించవలెను. తరువాత నీవు సువార్త ఆజ్ఞలకు లోబడవలెను. వాటిలో దేవునియందు, దేవుని కుమారుడైన క్రీస్తునందు విశ్వాసముంచుట (హెబ్రీ 11:6; యోహాను 14:1), నీ పాపములను గూర్చి మారుమనస్సు పొందుట (లూకా 13:3; అపొ.కా. 17:30), క్రీస్తు దేవుని కుమారుడని ఒప్పుకొనుట (రోమా 10:10), రక్షింపబడు నిమిత్తము నీటిలో ముంచడము బొందుట (మార్కు 16:16) యిమిడి యున్నవి. వీటిని చేయుటలో సువార్త వాగ్దానములగు పాపక్షమాపణ, పరిశుద్ధాత్మ అను వరము నీవు పొందెదవు, క్రీస్తులోను ఆయన సంఘములోను ప్రవేశించెదవు (రోమా 6:3, 4; అపొ.కా. 2:47). మరియు ఆత్మీయాశీర్వాదము లన్నియు నీవగును (ఎఫెసీ 1:3).

మీ ప్రాంతములో యున్న క్రీస్తు సంఘమును దర్శించవలసినదిగా నిన్నాహ్వానించుచున్నాను. ఆ సహోదరులు ప్రతి ఆదివారము ఆరాధనకు కూడుకొందురు, లేదా వారిని నీ యింటికి ఆహ్వానించుము !!

—జె.సి. ఛోట్.

# క్రీస్తు ఎప్పుడు వచ్చుచున్నాడు?

## (When is Christ Coming ?)

"ఆర్భాటముతోను, ప్రధానదూత శబ్దముతోను, దేవుని బూరతోను పరలోకము నుండి ప్రభువు దిగి వచ్చును......" (I థెస్స 4:16).

1. క్రీస్తు మరల వచ్చుచున్నాడు :

A) "మనుష్య కుమారుడు తన తండ్రి మహిమగలవాడై తన దూతలతో కూడ రాబోవుచున్నాడు" (మత్తయి 16:27).

B) "నేను మరల వత్తును" (యోహాను 14:3).

C) "మీ యొద్దనుండి పరలోకమునకు చేర్చుకొనబడిన యీ యేసే ఏ రీతిగా పరలోకమునకువెళ్లుట మీరు చూచితిరో ఆ రీతిగానే ఆయన తిరిగి వచ్చును" (అపొ.కా. 1:11).

2. ఆయన ఎట్లు వచ్చును ?

A) ఆయన వ్యక్తిగతముగా వచ్చును (అపొ.కా. 1:11).

B) ఆయన కనబడేలాగున వచ్చును (ప్రకటన 1:7).

C) ఆయన వినబడేలాగున వచ్చును (యోహాను 5:28).

D) ఆయన చెప్పకుండ వచ్చును (I థెస్స 5:2).

E) ఆయన మేఘారూఢుడై వచ్చును (లూకా 21:27).

F) ఆయన ప్రభావముతోను మహా మహిమతోను వచ్చును (లూకా 21:27).

G) ఆయన అగ్ని జ్వాలలలో వచ్చును (2 థెస్స 1:7-9).
ఇప్పుడే సిద్ధపడుము !

3. క్రీస్తు మరల ఎందుకు వచ్చుచున్నాడు ?

A) బోధించుటకు గాని, ఆహ్వానించుటకు గాని లేక తన్ను తాను బలిగా అర్పించుకొనుటకు గాని వచ్చుట లేదు. ఆయన మొదట వచ్చినపుడిదంతా చేసెను (హెబ్రీ 9:28).

**B)** ఒక రాజ్యమును స్థాపించుటకు కాదు (మార్కు 9:1; కొలస్స 1:13).

**C)** మానవునికి మరొక తరుణము నిచ్చుటకు కాదు (హెబ్రీ 9:27).

**D)** ఈ లోకమును నాశనముచేసి రాజ్యమును తండ్రియైన దేవుని కర్పించుటకు ఆయన వచ్చుచున్నాడు (I కొరింథీ 15:24; 2 పేతురు 3:10).

**E)** మృతులను లేపుట కాయన వచ్చుచున్నాడు (యోహాను 5:28).

**P)** లోకమునకు తీర్పు తీర్చుట కాయన వచ్చుచున్నాడు (అపొ.కా. 17:31):

1. గొప్ప జనసమూహము అక్కడ ఉండును (2 కొరింథీ 5:10).
2. గొప్ప న్యాయాధిపతి సింహాసనాసీనుడై యుండును (ప్రకటన 22:12).
3. గొప్ప గ్రంథములు విప్పబడును (ప్రక 20:12).
4. గొప్ప విభజన జరుగును (మత్తయి 25:31). భార్యా భర్తలు, యితర బంధువులు నిత్యము వేరుచేయబడుదురు. మరల కలిసి కొందుమను నిరీక్షణ యిక ఉండదు.
5. గొప్ప న్యాయ విమర్శ ప్రకటింపబడును (మత్తయి 25:46). "వీరు నిత్య శిక్షకును, నీతిమంతులు నిత్య జీవమునకును పోవుదురు".

నీవు నిత్యత్వమును ఎక్కడ గడుపుదువు?

క్రీస్తు ఎప్పుడు వచ్చుచున్నాడు?

**A)** "కొందరు ఆలస్యమని యెంచుకొనునట్లు ప్రభువు తన వాగ్దానమును గూర్చి ఆలస్యము చేయువాడు కాడు" (2 పేతురు 3:9).

**B)** ఆయన అనుకొనని గడియలో దొంగవలె వచ్చును. "అయితే ప్రభువు దినము దొంగ వచ్చినట్లు వచ్చును. ఆ దినమున ఆకాశములు మహాధ్వనితో గతించి పోవును, పంచ భూతములు మిక్కుటమైన వేండ్రముతో లయమై పోవును, భూమియు దాని మీదనున్న కృత్యములును కాలిపోవును" (2 పేతురు 3:10).

**C)** ఆయన వచ్చు సమయము ఏ మానవునికి, దేవదూతకు, చివరకు క్రీస్తుకు కూడ తెలియదు. "ఆదినమును గూర్చియు, ఆ గడియను గూర్చియు తండ్రి తప్ప ఏమనుష్యుడైనను, పరలోకమందలి దూతలైనను, కుమారుడైనను ఎరుగరు" (మార్కు 13 : 32).

**D)** తండ్రియైన దేవుడు తప్ప మరెవడును క్రీస్తు ఎప్పుడు వచ్చునో యెరుగడు (మార్కు 13 : 32).

5. మన మిప్పుడేమి చేయవలెను ?

**A)** సువార్తకు లోబడవలెను (1 పేతురు 4:17).

1. ప్రభువునందు విశ్వాసముంచుము (అపొ. కా. 16:30).
2. ప్రతి పాపమును గూర్చి మారుమనస్సు నొందుము (లూకా 13 : 3).
3. ఆయన నామమును ఒప్పుకొనుము (మత్తయి 10:32).
4. పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందుము (అపొ. కా. 2:38).

**B)** మెలకువగా నుండి ప్రార్థన చేయుము (మార్కు 13:33).

1. నమ్మకముగా యుండుము. ప్రకటన 2:10.
2. ఎల్లప్పుడు సంసిద్ధుడవై యుండుము. మార్కు 13:37.

నీకు దగ్గరలో యున్న క్రీస్తు సంఘారాధనలకు హాజరుకమ్ము. తక్షణమే క్రీస్తు సువార్తకు లోబడుము!!

—W. A. బార్క్ ఫీల్డ్.

## రెవరెండు

## ( Reverend )

క్రైస్తవ లోకములో 'రెవరెండు' అను మాటను ఎరుగని వారుండరు, కొన్ని మత శాఖలలో యున్న బోధకులకు యిట్టి బిరుదులుండుట మనకు తెలిసిన విషయమే. అట్లనే వారిని పిలుచుట కూడ వాడుకయైనది. అయితే ఈ మాటయొక్క అర్థమేమిటో యని ఎప్పుడైనా ఆలోచించితివా? మీ బోధకుని ఎప్పుడైనా అడిగావా?

'యేర్' అను హెబ్రీ పదమునకు 'రెవరెండ్' అని ఇంగ్లీషులో కీర్తనలు 111:9 లో అనువదించారు. ఈ పదము ఇంగ్లీషు బైబిలులో ఒక్కసారి మాత్రమే కనబడుతుంది గాని హెబ్రీ పాత నిబంధనలో ఈ పదము చాలసార్లు ఉపయోగింపబడింది. దానిని భయము, రోషము అని అర్థమిచ్చు యిత్యాది పదములతో అనువదించారు.

మన తెలుగు బైబిలు నందు, ఆయన నామము పరిశుద్ధమైనది, పూజింపదగినది" అని తర్జుమా చేసారు. ఇది ఎన్నటికిని వాస్తవమే. దేవుని నామము పూజింపదగినదే. ఆయన తప్ప మరెవడును పూజార్హుడు కాడు. రెవరెండు అను మాటకు పూజార్హుడు యని యర్థము. ఆ పూజార్హుడు ఈ విశ్వమునకు కర్తయు, నీ ప్రాణదాతయునై యున్నాడు. నిన్ను రూపించిన వాడు ఆయనే. నీవు ఆయనకు లోబడి, ఆయనను సేవించి, మహిమపరచవలెనని దేవుడు కోరుచున్నాడు. నీవు బ్రతికి యుండగా దేవునిని మాత్రమే పూజింపవలసియున్నది.

రెవ. పీటర్ అంటే ఏమిటి? పీటరు పూజింపదగినవాడని గదా? అయితే అహా. పేతురు - నేను నరుడనే గాని పూజార్హుడను కాదు

అని కొర్నేలితో చెప్పాడు (అపొ. 10:25, 26). సరే, పౌలు రెవరెండా? బాబోయ్ నేను రెవరెండును కాదని అపొస్తలుడైన పౌలు అరచి చెబుతున్నాడు (అపొ. 14:14, 15). మరి ఈ కాలపు రెవరెండ్ల సంగతి యేమిటి? వారిని గూర్చి బైబిలు ఏమి బోధించుచున్నది?

"ఏది దేవుడనబడునో, ఏది పూజింపబడునో, దాని నంతటిని ఎదిరించుచు, దాని కంతటికి పైగా వాడు తన్ను తానే హెచ్చించుకొనుచు, దేవుని ఆలయములో కూర్చుండును. గనుక ఎవడును మిమ్మును మోసపరచ నీయకుడి" (2 థెస్స 2:4). అబద్ధ క్రీస్తులు (మత్తయి 24:24), దొంగ అపొస్తలులు (2 కొరింథీ 11 : 13-15) వలె అబద్ధ రెవరెండ్లు వస్తారని పౌలు ప్రవచించి యున్నాడు. గనుక నేడు రెవరెండ్లని పిలువబడుచున్నవారు లోకములో యుండుట పౌలు పరిశుద్ధాత్మావేశము వలన పల్కిన ప్రవచన నెరవేర్పే తప్ప మరింకేమియు కాదు.

రెవరెండు అను మాటకు అర్థము తెలియకుండా నీవు బిరుదు వలె ధరించుకొన్నను, రెవరెండు అని దేవుని తప్ప నీవు ఎవరినైనను సంబోధించుచున్నను, ఈ క్షణమే దానిని విసర్జించు. అది దేవునికి మాత్రమే చెందును: **"Holy and Reverend is His name".** నీవు పూజార్హుడనని పిలిపించుకొనుచున్న యెడల దేవుని ఉగ్రత నీపై నిలచి యుండును. "దుర్నీతిచేత సత్యమును అడ్డగించు మనుష్యుల యొక్క సమస్త భక్తిహీనత మీదను, దుర్నీతి మీదను దేవునికోపము బయలుపరచ బడుచున్నది. ఎందుకనగా దేవుని గూర్చి తెలియ శక్యమైన దేదో అది వారి మధ్య విశదమై యున్నది. దేవుడు వారికి విశదపరచెను" (రోమా 1:18, 19).

రెవరెండ్ అంటే ఏమిటో విశదమైనది కదా? ఆమాట దేవు

నికి తప్ప మరెవ్వరికి చెందదు. మనుష్యులలో గొప్పవాడనని అనిపించు కొనుటకు దేవుని ఘనతను దొంగిలింతువా? సర్వశక్తుని నీతో సమానునిగా చేతువా? మహోన్నతుని నీతో సాటియైన వానిగా చేతువా? "మనుష్యులలో ఘనముగా ఎంచబడునది దేవుని దృష్టికి అసహ్యం" (లూకా 16 : 15). నీవు దేవుని దృష్టిలో అసహ్యుడవు కాగోరుచున్నావా? కాదుగదా? తప్పును తప్పుగా ఒప్పుకొనే ధైర్యము నీకున్నదా? అయితే సత్యమునకు విధేయత చూపించుము. అసత్యము నుండి, సాతాను బంధకముల నుండి యిప్పుడే బైటకు రమ్ము.

—S. P. దాస్.

## భక్తిగలవారే అయినను రైటు కాదు

## ( Religious but still Not Right )

క్రొత్త నిబంధన కాలములో క్రైస్తవులుగా మార్పుజెందిన వారిలో ఎంతమంది భక్తిగలవారని చెప్పబడెనో ఎన్నడయిన నీవు గమనించావా? వారిలో ఈ దిగువ కొంతమందిని గమనించుము:

1. ప్రతి జనములోనుండి వచ్చిన భక్తిగల యూదులు అనేకులు పెంతెకోస్తను పండుగదినము కొరకు యెరూషలేములో యున్నట్లు అపొ.కా. 2వ అధ్యాయము చెప్పుచున్నది.

2. అపొ.కా. 6:7 లో యాజకులలో అనేకులు విశ్వాసమునకు లోబడినట్లు చెప్పబడినది.

3. అపొ.కా. 8:26 నుండి యున్న కొన్ని వచనములలో ఐతియోపీయ రాణి అధికారి యొకడు లేఖనములు చదువుచున్నట్లు మాత్రమే గాక అతడు యెరూషలేములో ఆరాధనచేసి తిరిగి వెళ్ళుచున్నట్లు చదువగలము.

4. అపొ.కా. 10 వ అధ్యాయములో కొర్నేలి యను భక్తుని గూర్చి చెప్పబడెను. అతడు భయ భక్తులు గలవాడై, ప్రజలకు బహు ధర్మముచేయుచు ఎల్లప్పుడును దేవునికి ప్రార్థన చేయువాడు.

5. అపొ.కా. 16 : 14, 15 లో దేవుని ఆరాధించుచుండిన లూదియ యను దైవ భక్తిగల యొక స్త్రీని గూర్చి చెప్పబడెను.

ఈ ప్రజలందరు భక్తిగలవారై యుండి ఒకే ఒక్క నిజ దేవుని ఆరాధించుచుండినను, క్రీస్తు వర్తమానమును, సత్యమార్గమును వినగానే దేవుని దృష్టిలో వారి భక్తి సరియైనది కాదని గ్రహించిరి. పైన చెప్పబడినవారు క్రీస్తు సువార్త వినగానే ఏమిచేసిరో ఇప్పుడు గమనించుము :

1. పేతురు ప్రచురించిన వర్తమానమునకు ఇంచుమించు మూడువేలమంది విధేయులైరి. రక్షింపబడగోరుచు వారు మారు మనస్సు పొంది పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందిరి; పరిశుద్ధాత్మ అను వరమును పొందిరి (అపొ. కా. 2:38, 41).

2. యాజకులలో అనేకులు బాప్తిస్మము పొందిరి. వారికి బోధింపబడిన ఉపదేశ క్రమమునకు వారిలో ప్రతి ఒక్కడు లోబడెను (రోమా 6:17).

3. ఫిలిప్పు బోధించగా ఐతియోపీయాధికారి యేసును గూర్చి తెలిసికొనెను, క్రీస్తే దేవుని కుమారుడని ఒప్పుకొనెను, బాప్తిస్మము పొందెను (అపొ. కా. 8:36-39).

4. కొర్నేలి పేతురును తన యింటికి పిలువ నంపించుకొనెను. కొర్నేలియు అతని యింటివారందరును ఏమాటలవలన రక్షణ పొందుదురో ఆ మాటలు పేతురుద్వారా విని వారు బాప్తిస్మము పొందిరి (అపొ. కా. 11:14; 10:48).

5. లూదియ పౌలు చెప్పిన మాటలయందు లక్ష్యముంచెను. ఆమెయు ఆమె యింటివారును బాప్తిస్మము పొందిరి (అపొ. కా. 16:15).

ఈనాడుకూడ భక్తిగల వారనేకులున్నారు. వారు క్రీస్తు స్థాపించిన ఒకే ఒక్క సంఘములోగాక పలుచోట్ల యున్నారు. అయితే

మానవజ్ఞానమును బట్టి నడుచుకొను మార్గము సరియైనది కాదు (సామెతలు 14:12). తప్పుడు త్రోవలో ఎంత భక్తిగల జీవితమును జీవించినను దాని ప్రయోజనము శూన్యము. సద్భక్తి గలవారు పై నుదహరించిన వారివలె క్రీస్తు సువార్తకు లోబడి జీవించుట శ్రేయస్కరము.

—H. మైకల్.

---

సత్యవిషయమైన అనుభవ జ్ఞానము పొందగోరుచున్నారా? అయితే మేమిచ్చు ఉచిత బైబిలు తర్ఫీదును పొందండి. దేవుని గూర్చి, బైబిలు గ్రంథమును గూర్చి, క్రీస్తునుగూర్చి, క్రీస్తు స్థాపించిన సంఘమునుగూర్చి విపులముగా తెలిసికొని ఇతరులకు బోధించండి.

తర్ఫీదు కాలము : 6 వారములు మరియు 2 సంవత్సరములు

విద్యార్హతలు : కనీసము 10వ తరగతి చదివి యుండవలెను.

వయస్సు : 20 నుండి 60 సంవత్సరములు గలవారు రావచ్చును.

భోజన వసతులు : ఉచితం

దేవుని వాక్యమునందాసక్తి, వినయ విధేయతలు, క్రమశిక్షణ కలిగిన వారే దరఖాస్తు పెట్టుకొనవలెను. ఉచిత దరఖాస్తు ఫారమునకు ఈ రోజే దిగువ చిరునామాకు వ్రాయండి :

**The Director**
Kakinada School of Preaching
P.O. Box 57, KAKINADA - 533 001.

## కొర్నేలి యింటివారిని రక్షించిన దేమిటి?

## ( What Saved the House of Cornelius ? )

కొర్నేలి యింటివారి మీదికి పరిశుద్ధాత్ముడు దిగగానే వారందరు రక్షింపబడిరని అనేకులు చెప్పుచుందురు. పాపక్షమాపణ కొరకు బాప్తిస్మమవుసరం లేదని వాదించువారు సహజముగా ఇట్లు చెప్పుచుందురు. అయితే అపొస్తలుల కార్యములు 10, 11 అధ్యాయములను మనము చదువుకొని కొర్నేలిని అతని యింటివారిని రక్షించిన దేమిటో తెలిసికొందము.

1) ప్రభువు దూత కొర్నేలికి కనబడి నీవు యొప్పేకు మనుష్యులను పంపి పేతురు అను మారుపేరు గల సీమోనును పిలిపించుము. నీవును నీయింటివారందరును ఏమాటలవలన రక్షణ పొందుదురో ఆమాటలు అతడు నీతో చెప్పుననెను (అపొ. కా. 11 : 13, 14). పేతురు చెప్పు మాటలవలన కొర్నేలివారు రక్షింపబడుదురని పరిశుద్ధాత్ముడు చెప్పుచున్నాడు. వారికి జరుగబోయే దానివలన గాక వినబోయే దానివలన వారు రక్షింపబడుదురు.

2) కొర్నేలి సేవకులు పేతురును కనుగొని, కొర్నేలి నిన్ను తన యింటికి పిలువ నంపించి నీవు చెప్పు మాటలు వినవలెనని పరిశుద్ధ దూతవలన బోధింపబడెనని అతనితో చెప్పిరి (అపొ. కా. 10:22). కొర్నేలికి జరుగబోవు దానిపై గాక అతడు వినబోవు మాటలపై యున్న ప్రాముఖ్యతను మరల గమనించుము. నిజానికి పరిశుద్ధాత్ముడు అన్యజనులపై సయితము కుమ్మరింపబడునని అప్పటికి యెవరికి తెలియదు.

3) పేతురు కొర్నేలి యింటికిరాగా వారిద్దరిని సమావేశపరచిన సందర్భమును పేతురు వివరించుచు, కొర్నేలి యిట్లనెను :

"వెంటనే నిన్ను పిలిపించితిని; నీవు వచ్చినది మంచిది. ప్రభువు నీకు ఆజ్ఞాపించిన వన్నియు వినుటకై యిప్పుడు మేమందరము దేవుని యెదుట యిక్కడ కూడి యున్నాము" (అపొ. కా. 10:33). ఏదో ఒక అద్భుత కార్యము జరుగునని కొర్నేలి ఎదురు చూడ లేదు. తాను తన యింటివారును వినవలసిన మాటలు పేతురు చెప్పునని అతడెదురు చూచెను.

అప్పుడు పేతురు తన ప్రబోధము నారంభించెను. క్రీస్తుద్వారా సమాధాన సువార్త ఇశ్రాయేలీయులకు ప్రకటింపబడెనని అతడు వక్కాణించెను (10 : 3). మరియు ఈ వర్తమానము ప్రజలకు అందియ్యవలెననెడి ఆజ్ఞ అపొస్తలుల కీయబడెను; ఆయనయందు విశ్వాసముంచువాడెవడో వాడు ఆయన నామమూలముగా పాపక్షమాపణ పొందునని అతడు చెప్పెను (10:42, 43). పేతురు ఈమాటలు చెప్పుచుండగా పరిశుద్ధాత్ముడు కొర్నేలి యింటివారి మీదికి దిగెను. అప్పుడు వారు క్రీస్తు నామమందు బాప్తిస్మము పొందవలెనని ఆజ్ఞాపింపబడిరి (44-43 వచనములు). అపొ. కా. 2:38 లో యున్న రీతిగ వారు పాపక్షమాపణ నిమిత్తము బాప్తిస్మము పొందిరి. అపొస్తలుల ద్వారా జరిగించబడే బాప్తిస్మము ఒకే ఒక్కటియుండెను (ఎఫెసీ 4:5). అది పాపక్షమాపణ కొరకు గనుక కొర్నేలి యింటివారిపైకి పరిశుద్ధాత్ముడు అందుకొరకు దిగలేదు.

మన అంశమును మార్కు 16:16 తోను, రోమా 1:16 తోను పరీక్ష చేయవచ్చును. మొదటిగా సువార్తను నమ్మి బాప్తిస్మము పొందువారు రక్షింపబడుదురని ప్రభువు చెప్పెను. తరువాత నమ్ము ప్రతివానిని రక్షించుటకు సువార్త దేవుని శక్తియని చెప్పబడెను. సర్వ సృష్టికి సువార్త ప్రకటింపబడవలెను మరియు దానిని నమ్ము ప్రతివా

(మిగతా ఆఖరిపేజీలో)

దుసు దానివలన రక్షింపబడుదురు. గనుక కొర్నేలి యింటివారిపై పరిశుద్ధాత్ముడు దిగినందువలన గాక వారు సువార్తను విని విశ్వసించి దానికి లోబడినందున వారు రక్షించబడిరి.

దేవుని సత్యమును మనము అపార్థము చేసికొనకుండు నిమిత్తము ఆయన దానిని పెక్కుసార్లు వక్కాణించెను. పేతురొక వర్తమానమును తెచ్చుచున్నాడనియు, రక్షణ ఆ వర్తమానముపై ఆధారపడి యుండుననియు దేవుడు, దేవుని దూత, కొర్నేలి, అపొ. పేతురు, చివరకు కొర్నేలి సేవకులు ఎరిగియుండిరి. దీనిని మన మెట్లు అపార్థము చేసికొన గలము ?

—W. N. జేక్సన్.

From
SATYA WAKKU
P.O. Box 80
KAKINADA–533 001

**BOOK-POST**
Printed Book only

To
........................................
........................................
........................................